
మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి


పీర్జాదిగూడలో ఓటును అభ్యర్థిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, నాయకులు


శామీర్‌పేట మండలం లాల్‌గడి మలక్‌పేట గ్రామంలో..

THE CIEFL COOPERATIVE HOUSING SOCIETY LTD,
TAB No.277, East Annad Bagh, Malkajgiri,
Medchal-Malkajgiri District-500047.

NOTICE

All the members of the CIEFL Cooperative Housing Society Ltd (U/L), are informed that the G.B. meeting will be held on 02-07-2024 at 11 AM, in the premises of society's office, to discuss the following agenda., under the chairmanship of the SI/Liquidator.
1). Claims & objections if any 2). Loans & Advances if any
3). Any other items related to the society with the permission of the chair.
Failure to attend the said G.B. meeting, will be treated as they have no claims/objections/ Dues etc.

Sd/- Senior Inspector/ Liquidator
The CIEFL CHS Ltd., (U/L)
(M) 9959966474
Date. 30-04-2024.

హామీలు మరిచిన కాంగ్రెస్, బీజేపీలకు ఓటెయ్యొద్దు

- చర్లపల్లి డివిజన్‌లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రచారం
- నాయకులతో ఎమ్మెల్యే 'మర్రి' సమావేశం
- ప్రచార సరళిపై దిశానిర్దేశం
- గ్యారెంటీల అమలులో రేవంత్ విఫలం
- కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు..
- ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తున్న పార్టీ శ్రేణులు

ఏఎస్‌రావునగర్ డివిజన్ మార్కండేయనగర్‌లో కార్పొరేటర్ శిరిషాసోమశేఖర్‌రెడ్డితో కలిసి ప్రచారం పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

కీసరలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కాప్రాడివిజన్ వంపుగూడలో ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాచారంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

చర్లపల్లి, ఏప్రిల్ 30: అమలు కానీ హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఎన్నికల్లో ఓటెయ్యొద్దని,వారికి తగిన బుద్ధి చెప్పాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చా రు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని పరిమళనగర్, సుబ్రహ్మణ్యనగర్, మార్కండేయనగర్, పల్లె ప్యారడైజ్, పల్లె ఎన్‌క్లేవ్ తదితర కాలనీల్లో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రామారావు, బీఆర్ఎస్ నాయకుడు సోమశేఖర్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కో సం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మంగళవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ అందించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార్‌స్వామి, నాయకు లు బాల్‌రాజు, మణెమ్మ, లక్ష్మీనారాయణ, రహీం, శిరీషారెడ్డి, రహీం, మహిపాల్, రామారావు, గజ పతిరెడ్డి, శంకర్‌బాబు, మణిక్యం, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభు, దాసు, గిరి, రాజిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి, పుక్కట్‌నగర్, ఆఫీసర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు మహేశ్‌గౌడ్, కనకరాజుగౌడ్ ఆధ్వర్యంలో రాగిడి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌గౌడ్, గిరిబాబు, అనిల్, జయకృష్ణ, కడియాల బాబు, రాఘవరెడ్డి, రెడ్డినాయక్, అనిల్‌కుమార్, కొమ్ము సురేశ్, దాసరి కనకయ్య, పరుశురాం,మహిళలు పాల్గొన్నారు.

- **మల్కాజిగిరి:** హామీలు మరిచిన కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నా రు. మంగళవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో స్థానిక నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రజా సంక్షేమం కోసం అనే పథకాలు అమలుచేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభు త్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ఓటర్లను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తుందని, కానీ ప్రజలు నమ్మి ఓటు వేసే పరిస్థితులో లేదని అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ నర్సింగరావు, జేఏసీ వెంకన్న, అంజయ్య, చిన్నయాదవ్, నవీన్‌యాదవ్, నరేష్, ఉపేందర్, ప్రభాకర్ గౌడ్, సూర్యప్రకాష్, శ్రీనివాస్, శ్రీధర్, అబ్దుల్ గఫార్, వంశీ, రాజు, వేణు, శ్రీకాంత్, జావేద్, ఖలీల్, బాబురావు, సంజీవ్,విజయకుమారి, కవిత, గాయత్రి, జ్యోతి పాల్గొన్నారు.
- **రామంతాపూర్:** రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరుతూ మంగళవారం రామంతాపూర్‌లోని ఆనంద్‌నగర్, రాంశంకర్‌నగర్,శ్రీనగర్‌కాలనీ,పాతరామంతాపూర్,తదితర ప్రాంతాల్లో సమన్వయ కమిటీ సభ్యులు సర్వబాబు బాబు యాదవ్, మహేందర్‌ముదిరాజ్, ఎండీముస్తాక్,తదితరులు ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయాకర్‌రెడ్డి,జాహంగీర్,చాన్‌పాష, కుతుబ్బాయి,ఆవేద్‌బాయ్,ఆపిల్,టోని,లింగం,ఆనంద్‌యాదవ్,వెంకటేశ్,కిషన్,ధన్‌రాజ్,మహేందర్,సతీశ్ కుమార్, పద్మ, లక్ష్మి,సరిత,సుశీల,స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో రామంతాపూర్‌లోని సత్యనగర్,రవీంద్రనగర్,శ్రీనగర్ కాలనీ, లక్ష్మికాంత్‌నగర్,తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు సంపత్‌రావు,నర్సింగ్‌రావు, శంకర్,డాన్‌శీను,శంకర్,శ్రీనివాస్,శ్రీనివాస్‌రెడ్డి, సాగర్,రవి, రామచంద్రాచారి,గోపీ పాల్గొన్నారు. హబ్సిగూడ డివిజన్‌లోని వీధినంబర్ 8 తదితర ప్రాంతాల్లో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బివిచారి, సోమిరెడ్డి తదితరులు రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కైలాస్‌పతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.
- **మల్లాపూర్:** మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్, శాంతినగర్ కాలనీల్లో మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు.

కార్యక్రమంలో నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్, గ్రీన్‌హిల్స్ కాలనీ న్యూ భవానీనగర్ కాలనీల్లో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలంటూ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు.

- **శామీర్‌పేట:** శామీర్‌పేట మండలం లాల్‌గడి మలక్‌పేట గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎంపీపీ ఎల్లూభాయిబాబు, మాజీ సర్పంచ్ సరసం మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, హనుమాన్‌దాస్, నర్సింగ్‌రావు, రవీందర్, వెంకట్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను గుర్తు చేస్తూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు.
- **జవహర్‌నగర్:** రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును కోరుతూ జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుడు సుధాకర్ చారి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనోహర్ సాగర్, సంతోష్‌కుమార్, సత్యనారాయణ, సంతోష్ చారి, సురేష్, రాజేష్, మహిళలు ఉన్నారు.
- **కీసర:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం నాయకులు శ్రీధర్‌రెడ్డి, వెంకటేశ్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్, బాల్‌రాజ్‌తో కలిసి జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్ ప్రచారం చేశారు.
- **కాప్రా:**కాప్రా డివిజన్‌లో పరిధిలోని వంపుగూడ, గోపాల్‌రెడ్డినగర్ కాలనీల్లో నాయకులు నవీన్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, సరోజ, గణేష్, సయ్యద్ అలీ ప్రచారం చేశారు.
- **పీర్జాదిగూడ:** కార్పొరేషన్ పరిధి పలు డివిజన్లో మేయర్ వెంకట్‌రెడ్డి ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులతో కలిసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, డివిజన్ల ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉప్పల్: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. కాలనీల్లో తిరుగుతూ, మహిళలకు బొట్టు పెడుతూ, వ్యాపారస్తులను కలుస్తూ ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

WANTED
Wanted: Pre School Teachers
(Only Ladies) Salary is
Not A Concern for
Deserving Person
Walk interview on 2 may 2024 Betwen 10 AM to 4 PM
WONDERLAND PRESCHOOL
Shanti Nagar Main Road, Ramanthapur, Hyderabad
Send your resume: jshphd7@gmail.com
Cell: 7989432355, 8977547212

2023 - 24. 10వ తరగతి ఫలితాల్లో కేర్‌ఆఫ్ అడ్రస్‌గా నిలిచిన హోలీ ఫేయిత్ హై స్కూల్
HOLY FAITH HIGH SCHOOL
(Recognised by Govt. of T.S.)
Krishna Nagar Colony, Macha Bollaram, Sec-bad. PH: 8464895571
2023-2024 10వ తరగతి ఫలితాలే మా విద్యార్థుల ప్రతిభకు పాఠశాల కృషికి నిదర్శనం
అందుకు సహకరించిన తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి మా హృదయపూర్వక ధన్యవాదములు

100 % RESULTS WITH MERIT MARKS
SCHOOL TOPPERS IN SSC 2024
Hearty Congratulations to School Toppers and Succesful Students in SSC 2024

వైభవంగా సాయిబాబా ఆలయ రజతోత్సవం

ఉప్పల్, ఏప్రిల్ 30: చిలుకానగర్ డివిజన్ ధర్మపురికాలనీలోని సాయిబాబా ఆలయ రజతోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్ హాజరైనారు. ఈ సందర్భంగా షిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన 1001 కలశ పూజ, చండీహోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు ప్రవీణ్ ముదిరాజ్, మహేందర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు డా.మధుకర్‌రెడ్డి, ప్రతినిధులు పర్వేష్‌సింగ్ పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

శామీర్‌పేట, ఏప్రిల్ 30: చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి చెందిన సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగు చూసింది. మూడుచింతలపల్లి మండలం ఆద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన కావలి మల్లేశ్(55) గ్రామ పరిధిలోని ఎల్లగూడ వాగులో సోమవారం చేపల పట్టడానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాడు. గ్రామస్తులు, మత్స్యకారులు వాగులో వెతికి చూసిన ఆచూకీ లభ్యం కాలేదు. మంగళవారం ఉదయం మృతదేహం నీటిలో తేలింది. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై ఎంపీపీ ఆగ్రహం

ఘట్‌కేసర్,ఏప్రిల్30: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురువుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పార్కు స్థలాలు,నాలాలు,ఆక్రమణకు గురవుతున్నా, అధికారులు,గ్రామాల్లో సెక్రటరీలు పట్టంచుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఇలాంటి అధికారుల పై చర్యలు తప్పవని ఎంపీపీ స్పష్టం చేశారు. అంతకు ముందు పలు శాఖల తీరుపై అధికారులు,ప్రజాప్రతినిధులు చర్చించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ జంగమ్మ,ఎంపీడీఓ గీతారెడ్డి,ఎంపీఓ జి.రవి, ఎంపీటీసీలు రామారావు,భాస్కర్‌రెడ్డి,శోభారాణి,ఆకోష్షన్ సభ్యుడు ఎగ్చాల్,అధికారులు,మండల గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠ

శామీర్‌పేట, ఏప్రిల్ 30: మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు కుమ్మరి బస్తీలో మంగళవారం దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపుల కేసులో నిందితుడికి జైలు

మేడ్చల్, ఏప్రిల్ 30 : అదనపు కట్నం కోసం వేధింపుల కేసులో నిందితుడికి మేడ్చల్ 9వ మెట్రోపాలిటన్ కోర్టు న్యాయమూర్తి దిలీప్ నాయక్ ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.1 వేయి జరిమానా విధించారు. ప్రభుత్వ న్యాయవాది విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కొంపల్లికి చెందిన అబిబాబేగంకు అఫీస్‌నగర్‌కు చెందిన నసీరుద్దీన్‌తో వివాహం జరిగింది. పెండ్లి జరిగిన సంవత్సరాల తర్వాత అదనపు కట్నం కోసం భర్త,భార్యను వేధింపులకు గురి చేశారు. దీంతో అబిబాబేగంపేట్‌బషీర్‌బాగ్ పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు తగిన ఆధారాలను కోర్టుకు సమర్పించారు. ఇరు వర్గాల మధ్య వాదోపవాదనలు విన్న న్యాయమూర్తి నసీరుద్దీన్‌కు ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.1వేయి జరిమానా విధించినట్లు తెలిపారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

మేడ్చల్, ఏప్రిల్ 30: ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..మేడ్చల్ మండలం మునిరాబాద్‌కు చెందిన నవనీత(33), భర్త వెంకటేశ్‌తో విడిపోయి తల్లిగారి ఇంట్లో ఉంటుంది. మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారు. మంగళవారం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కీసర, ఏప్రిల్ 30: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మైలారం చింటు కుటుంబానికి మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్ ముదిరాజ్ రూ.10వేలు,కాంగ్రెస్‌నాయకులు రమేశ్‌గుప్త రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు

మల్లాపూర్‌లో డప్పు చప్పుళ్లతో కాలనీల్లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

హబ్సిగూడ డివిజన్ వీధినంబర్ 8లో కూరగాయలు అమ్మే మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నేత ప్రభాకర్‌రెడ్డి.

రామంతాపూర్ సత్యనగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జ్యోత్స్నానాగేశ్వర్‌రావు

తూంకుంటలో 9.3 జీపీఏ సాధించిన విద్యార్థిని లీనశ్రీని అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

'పది'లో సత్తా చాటిన 'సర్కారు' విద్యార్థులు

- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు
- అభినందించిన ఉపాధ్యాయులు
- హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు
- 'పది'లో గురుకులాల విజయకేతనం

9.7శాతం జీపీఏ సాధించిన కాప్రా జడ్పీ హెచ్ఎస్ విద్యార్థి అజయ్‌కుమార్

పదో తరగతి 10కి 10 జీపీఏ సాధించిన విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న

9.8 జీపీఏ మార్కులు సాధించించిన మేడిపల్లి జడ్పీ పాఠశాల విద్యార్థి టి. శివకుమార్

అన్నికగుప్తా(9.5/10)

10కి-10 జీపీఏ సాధించిన చరితశ్రీ

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ ప్రభుత్వ బాలిక పాఠశాలలో పదోతరగతి ఫలితాల్లో ఎనిమిది మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చడతో మంగళవారం వారిని చైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్ సన్మానించారు.

నూతన్‌కల్ జడ్పీహెచ్ఎస్‌లో..

శామీర్‌పేట, ఏప్రిల్ 30: 10వ తరగతి ఉత్తీర్ణత ఫలితాల్లో మేడ్చల్ మండల నూతన్‌కల్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని లక్ష్మీ ప్రజన్న 10కి 10 జీపీఏ సాధించి టాఫర్‌గా నిలిచింది. మేడ్చల్ మండలం గౌడవెల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి అమీషా 9.8 జీపీఏ, నవ్య 9.7, బాలికల జడ్పీహెచ్ఎస్ అశ్విత 9.7, జడ్పీహెచ్ఎస్ రావల్‌కోల్ విద్యార్థి దామిని 9.7, జడ్పీహెచ్ఎస్ నూతన్‌కల్ విద్యార్థి రుచిత 9.7, జడ్పీహెచ్ఎస్ శ్రీరంగవరం విద్యార్థి జశ్వంత్ 9.7, బాలికల జడ్పీహెచ్ఎస్ విద్యార్థి అక్షిత 9.5, జడ్పీహెచ్ఎస్ గిర్మాపూర్ విద్యార్థి కృతిక 9.5, డబిల్‌పూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థి అదిల్, సౌమ్యలు 9.5, ప్రనవ్‌స్వరూర్ 9.3, జడ్పీహెచ్ఎస్ నూతన్‌కల్ విద్యార్థి నిత్యశ్రీ 9.3, జడ్పీహెచ్ఎస్ శ్రీరంగవరం విద్యార్థులు జ్యోతిక, అంజూమ్‌లు 9.3, బాలికల జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని అధితి 9.3, గౌడవెల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి క్యావ 9.3, జడ్పీహెచ్ఎస్ జీపీ.పల్లి విద్యార్థి ఉదయ్‌శ్రీ 9.2, జడ్పీహెచ్ఎస్ రావల్‌కోల్ విద్యార్థి జహ్నవి 9.2 జీపీఏలు సాధించి టాఫర్స్‌గా నిలిచినట్లు ఎంఈవో వసంతకుమారి తెలిపారు.

శామీర్‌పేటలో....

శామీర్‌పేట మండలం అలియాబాద్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని రజిత 10కి 9.7 జీపీఏ సాధించగా తూంకుంట జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని లీనశ్రీ 9.3, ఉద్దెమర్రి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి వైష్ణవి 9.3, ఉమమహేశ్వరి 9.2, వైష్ణవి 9.2, తుర్కపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి రఘునాథ్‌క 9.2, జడ్పీహెచ్ఎస్ అలియాబాద్ విద్యార్థి ఐశ్వర్య9.2, సౌమ్య 9.0, పోలముద్ర 9.0, జడ్పీహెచ్ఎస్ పొన్నాల్ విద్యార్థి కౌశిక్‌చారి 9.0 జీపీఏ సాధించినట్లు ఎంఈవో సవంతకుమారి ప్రకటించారు.

రెసిడెన్షియల్ స్కూల్‌లో ప్రభంజనం

మల్కాజిగిరి: మౌలాలిలోని సనత్‌నగర్ జీ1 తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న చరితశ్రీ, ప్రణవీకు 10కి-10 జీపీఏ సాధించారు. స్కూల్‌లో 54విద్యార్థినులు పరీక్షలు రాయగా జీపీఏ 9కి పైగా 18మంది, 8కి పైగా 23మంది,7కు పైగా 10మంది, 6గురుతో ఒకరితో కలిపి అందరు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ వీ మాధవి రెడ్డి తెలిపారు.

కాప్రా జడ్పీ హైస్కూల్‌లో..

కాప్రా: కాప్రా జడ్పీ హైస్కూలు మొత్తం 74శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 125 మంది (బాలురు 53మంది, బాలికలు 72మంది)టెన్త్ పరీక్షలు రాయగా వీరిలో 92 మంది (బాలురు 39, బాలికలు 53) ఉత్తీర్ణులైనట్టు హెడ్మాస్టర్ బి.రాము తెలిపారు. ఆంగ్లం మాధ్యమంలో 91 మంది (37మంది బాలురు, 54మంది బాలికలు) పరీక్షలు రాయగా, వీరిలో 78 మంది (బాలురు 33 మంది, బాలికలు 45మంది) ఉత్తీర్ణులయ్యారని ఆయన వివరించారు. పాఠశాల మొత్తంలో జి.అజయ్‌కుమార్ అనే విద్యార్థి 9.7శాతం జీపీఏ సాధించి ప్రథముడుగా నిలిచాడని, ఆర్.ప్రసన్న, ఈ. అనూష అనే విద్యార్థినులు 9.5 జీపీఏ సాధించినట్టు హెడ్మాస్టర్ తెలిపారు. అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులను పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు అభినందించారు.

మేడిపల్లి మండలంలో..

పీర్జాదిగూడ: 2024 సంవత్సరంగాను మేడిపల్లి మండలంలోని బోడుప్పల్, చెంగిచర్ల, మేడిపల్లి, పీర్జాదిగూడ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మొత్తం 300 మంది పరీక్షలు రాయగా 224 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. మేడిపల్లి మండలం కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు 93 శాతం ఉత్తీర్ణులయ్యారు. మండలంలోనే మేడిపల్లికి చెందిన పాఠశాలలో చదివిన విద్యార్థి టి.శివకుమార్ 9.8 జీపీఏ మార్కులు సాధించినట్లు పాఠశాల హెచ్ఎం సత్యప్రసాద్ తెలిపారు.